

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ మండలంలోని మున్నా నూర్ గ్రామానికిచెందిన మశిగుండ్ల పల్లి బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబానికి ఎంపీపీ సుదర్శన్ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, రాఘవ రెడ్డి, జానకి రాములు,శ్రీశైలం శ్రీశైలంయాదవ్, ఆంజనేయులు, యాదగిరి,మాసయ్య,నర్సోజిచెన్నయ్య,రాగుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1

సోమవారం 14 ఆగస్టు 2023





ఎండుతున్న పంటలు

- పదును ఆరిపోయిన పత్తి పంట
- నీళ్లు లేక నాటు పడని మిర్చి
- పత్తి కంది పంటకి గడ్డుకాలం
- స్పింక్లర్ వైపు రైతుల పరుగు
- వర్షాలు రాకుంటే ఖరీఫ్‌కు కష్టమే





నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఖరీఫ్‌లో వర్షాలు బాగా కురిస్తే అప్పుల నుంచి బయట పడతామ నుకున్న రైతులకు నిరాశ మిగిలింది. పత్తి మొలకలు బాగా పెరగాల్సిన దశలో వర్షాలు లేక మొలకలు ఎండిపోతున్నాయి. విత్తన దశలో వర్షాలు లేక పత్తి పంట ఆలస్యమైంది. దీంతో రైతులు పూర్తిస్థాయిలో పత్తి సాగు చేయలేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాధారణంగా 8 లక్షల ఎకరాలు పత్తి పంట సాగు కావాలి. ఏడాది కేవలం 6 లక్షల ఎకరాల పత్తి పంట మాత్రమే సాగైంది. మిగతా రెండు లక్షల ఎకరాలు బీడు గానే మిగిలింది. సాగైనా పత్తి పంట సైతం వర్షాలు లేక పెరగడం నిలిచిపోయింది. లక్ష 75 వేల ఎకరాల్లో మిర్చి సాగు కావాల్సి ఉంది. నారు మల్లు వేసి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు రైతులు నారు నాటారు. నారు నాటిన ప్రారంభ దశలోనే వర్షం నిలిచిపోయింది. విలువైన విత్తనాలు తెచ్చి రైతులకు ఎదురుచూపు మిగిలింది. మొక్కజొన్న సైతం ఉమ్మడి జిల్లాలో రెండు లక్షల ఎకరాల సాగయింది. మిర్చి పత్తి మొక్కజొన్న సాగు చేసిన రైతులు వర్షం లేక విలవిలలాడిపోతున్నారు. ఆకులు మాడి ఎండిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వనపర్తి జిల్లాలో గతేదాది ,ఈ ఏడాది పంటసాగు తగ్గింది. గతేడాదితో పోల్చితే వనపర్తి,గద్వాల ,మహబబ్‌నగర్ జిల్లా పంటల విస్తర్ణం తగ్గగా, ఇప్పుడు అదును ఎండి వేసుకోవాల్సింది. వరి మాత్రమేనని రైతులు తెలిపారు. వనపర్తి జిల్లాలో గతేడాది మొక్కజోన్న 12,077 ఎకరాలు ఉండగా ఈ ఏడాది మాత్రం 1,240 ఎకరాలు సాగుచేశారు. అలాగే పత్తి 2,988 ఎకరాలు ఉండగా ఇప్పుడు 16,345 ఎకరాలు సాగుచేశారని రైతులు తెలిపారు. గద్వాల జిల్లాలో 2.22 లక్షల ఎకరాల్లో ఉంటే ఈ ఏడాదిలో 1.31 లక్షల ఎకరాల్లో సాగు చేశారు.మహబూబ్‌నగర్ జిల్లాలో సాధరణ సాగు 99,700 ఎకరాలుండగా ,గతేడాది సాగును పరిశీలిస్తే 99,536 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. కానీ ఈ ఏడాది 85,618 ఎకరాల పంట సాగు చేశారని అధికారులు తెలిపారు.

ఖరీఫ్ సాగుకు కష్టాలు చుట్టుముడుతున్నాయి. వర్షాధార మీద సాగయ్యే పత్తి మిర్చి కంది పంటల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షాలు లేక పంటలు ఎండు ముఖం పట్టాయి. ముఖ్యంగా పత్తి, మిర్చి సాగు చేసిన తర్వాత ఒక వర్షమైన రాలేదు.బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వారం రోజులు ముసురు వచ్చింది. ఆ తర్వాత మేఘాలు మొహం చాటేశాయి. వర్షాలు లేక సాగు భూములు తడారి పోతున్నాయి.

పోద్దొస్తమానం ఎండలు... రాత్రిపూట ఉక్కపోత

పగలు వేసవిని తలపిస్తున్న ఎండలు ఖరీఫ్ సాగును మాడ్చేస్తున్నాయి. రాత్రిపూట ఒక్కపూటతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరో వారం రోజుల్లో వర్షాలు రాకుంటే వరి పంటపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయి. ఖరీఫ్ మొదలై రెండు నెలలు దాటిన ఇప్పటివరకు భారీ వర్షాలు రాలేదు. వరదలు వచ్చి చెరువులు నిండలేదు. రాష్ట్ర ప్రభుత్వం సాగు విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరారు.

పంటలను కాపాడుకోవాలి : రైతులు

సాగు పంటలను కాపాడుకోవాలని రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. బోరు బావుల ద్వారా నీరు అందిస్తున్నారు. బోరు బావుల్లో ఆశించిన స్థాయిలో నీళ్లు లేకపోవడంతో డ్రిప్ స్పింక్లార్ విధానాన్ని పాటిస్తున్నారు. చెరువులు కుంటల్లో ఉన్న నీటిని తోడి పంటలకు మళ్లిస్తున్నారు. అయినా పూర్తిస్థాయిలో నీళ్లు ఇచ్చే పరిస్థితులు లేవు. డ్రిప్పు సింక్లోర్ పరికరాలను అందజేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరారు.

డ్రిప్ స్పింక్కర్ పరికరాలను ఉచితంగా అందజేయాలి

నాగర్ కర్నూల్ జిల్లాలో పత్తి మిర్చి పంటలను అధికంగా సాగు చేస్తారు. ఆలస్యంగా వర్షాలు రావడమే కాక పంటలు సాగు చేసిన తర్వాత ఇప్పుడు వర్షం కనుమరుమరు అయ్యింది.దీంతో వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయే అవకాశాలున్నాయి. పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం స్పింక్లర్ డ్రిప్పు పరికరాలను వెంటనే ఉచితంగా అందజేయాలి. వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి పెట్టేలా రైతులకు అవగాహన కల్పించాలి.

బాల్ రెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్ కర్నూల్

కనీస వేతనాలు అమలు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. పి జగన్

నవతెలంగాణ- జడ్చర్ల

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. పి జగన్ అన్నారు. జడ్చర్ల మండలం లోని కిష్టంపల్లి ,తంగెళ్లపల్లి, గంగాపూర్, చర్లపల్లి, గ్రామాలలోవ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో వ్యవసాయ పొలాల దగ్గరికి వెళ్లి వ్యవసాయ కూలీలతో కరపత్రాలు పంపిణీ చేసి వ్యవసాయ కూలీలతో మాట్లాడారు...ప్రస్తుత ధరల కనుగుణంగా వేతన చట్టాన్ని సవరించాలన్నారు. .రోజు కూలి రూ" 600/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్ ,డీజిల్ ,వంటగ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయి. వీటిని కొని తినలేని పరిస్థితుల్లో పేదలు జీవిస్తున్నారు అర్ధాకలితో వ్యవసాయ కార్మికులు బ్రతుకీడుస్తున్నారు వ్యవసాయ కార్మికులరోజువేతనం (నిజమేతనాలు) పెరగటం లేదు సాధారణంగా గ్రామాలలో 250 రూపాయల నుండి 350 రూపాయల కూలి వస్తుందన్నారు .కొత్త పద్ధతిలో వరి నాట్లకు 400 నుంచి 600 రూపాయలు వస్తున్నదన్నారు. వ్యవసాయ రంగంలో పని దినాలు 60 నుండి 80 రోజులు మాత్రమే పని దొరుకుచున్నదన్నారు. యంత్ర వ్యవసాయం వల్ల పని దినాలు తగ్గుతున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో సరళీకృత ఆర్థిక విధానాల ప్రభావం వల్ల కూలి దోపిడి తీవ్రతరంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, జి ఆండాలు ,పిసాయిలు ,సుందరమ్మ ,జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థపై అవగాహన



నవతెలంగాణ- బాలానగర్

స్వాతంత్రము వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను ఎప్పుడు మర్చిపోరాదని టీం కోఆర్డినేటర్ రంగయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం బాలానగర్ మండల పరిధిలోని గంగాధర్ పల్లి సూరారం,ఉడిత్యాల ,వీరన్న పల్లి, బాలానగర్ మండల కేంద్రంలో కళాబృందంతో ప్రజలకు అవగాహన సదస్సు కల్పించారు. ప్రజలు ఎప్పుడు కలిసి మెలిసి ఉండాలని హత్యాచారాలు హత్యలు కు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. అమరవీరుల త్యాగాలు కూడా ఎప్పుడు మర్చిపోరాదని వారి స్ఫూర్తితోనే మనము నడవాలని ఉడిత్యాల బస్టాండ్ ఆవరణలో కళాబృందం ద్వారా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ గౌడ్, ఎంపీటీసీ భర్త శంకర్ నాయక్, మాజీ ఎంపీటీసీ వి శరణమయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సీఐటీయూ ఆధ్వర్యంలో రాత్రి కేక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశవ్యాప్తంగా జరుగుతున్న సోమవారం రాత్రి 8 గంటల నుంచి 12:30 గంటల వరకు(నైట్ విజిల్)రాత్రి కేక మహబూబ్ నగర్ జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలు, బాలానగర్, భూత్పూర్ మండల కేంద్రాల్లోనూ చేపడుతున్నామని సకల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు..రాష్ట్ర పరిధిలోని గ్రామపంచాయతీ ,మున్సిపల్, షెడ్యూల్ పరిశ్రమల్లో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ , వచ్చే జీవోలను సవరించి వేతనాలు పెంచాలన్నారు. ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జరిగే నిరసన కార్యక్రమంలో సకల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు .

మొక్కలు నాటారు.. నీరు మరిచారు



నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమం మండలంలో నీరు కారుతుంది. పేరుకే కాగితాల పైన లక్షల మొక్కలు నాటినట్లు అక్కడ బతికిన మొక్క ఒకటి లేదు.

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని బాలానగర్ నవాభపేట వెళ్లే రోడ్డుపై ఉపాధి హామీ కూలీలతో హడావిడిగా గుంతలు తీసిమొక్కలు నాటారు. నీరు పోయడం మరిచారు.పెట్టిన మొక్కలు మొత్తం ఎండిపోయాయి దీనికి బాధ్యులు ఎవరు కాగితాల పైన మొత్తం లక్షల మొక్కలు నాటినట్లు ప్రభుత్వానికి నివేదిక అందించారు. కానీ తీసిన గుంతలోనే మరోసారి తీసి మొక్కలు నాటారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లో పనితీరు ఇలా భాగంగా హడావిడిగా మొక్కలు నాటారు. మీరు లేక ఎండిపోయాయి ఇదే పరిస్థితి హరితహారం లో కూడా కొనసాగుతుంది దీన్ని పట్టించుకునే నాథుడు ఎవరు రికవరీ చేసేది ఎవరు? వారి పైన చర్యలు తీసుకోవాలని స్థానికులు అన్నారు.

కొనసాగుతున్న స్కూల్ స్వీపర్ల సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె ఆదివారం కూడా కొనసాగింది. 49రోజులుగా కావస్తున్న ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేదని జిల్లా అధ్యక్షులు చంద్రాయుడు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ స్వీపర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. నెలకు 1623 రూపాయలు, 4 వేల రూపాయలు కుటుంబం ఎలా గడుస్తదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లకు నెలకు 27 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో స్కూల్ స్వీపర విజయమ్మ చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నడపలేక చనిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎంతోమంది స్లీపర్లు చనిపోతుంటే తెలంగాణ ప్రభుత్వానికి స్లీపర్ల సమస్య పైన దయ చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్ నాగయ్య జిల్లా కోశాధికారి బాలరాజు, జడ్చర్ల ఇస్తరయ్యా, మన్నెమ్మ , రాములమ్మ, జిల్లా నర్సింహులు గౌడ్, విజయకుమార్, వెంకటేష్, జయమ్మ, రత్నమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ఆగస్టు 15న కవి సమ్మేళనం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా కళాకారుడు గద్దర్, ప్రజాస్వామిక మేధావి జనాబ్ జహీరుద్దీన్ అలీ ఖాన్ స్మరించుకుందామంటూ ఆగస్టు 15వ తేదీన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త ఎస్ఎం ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు రెడ్ క్రాస్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగే ఈ కవి సమ్మేళనానికి ముఖ్య అతిథి జయరాజ్ ప్రజాకవి వాగ్గేయకారులు, అతిథులుగ ఉబేదుల్ల కొత్వాల్, జగపతి రావు, హనీఫ్ అహ్మద్, వి. కురుమూర్తి, విల్సన్ పాల్గొంటారని తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని కవులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు, గద్దర్, జహీరుద్దీన్ అలీ ఖాన్ స్మారకార్థం నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశ స్వతంత్ర స్ఫూర్తి, లౌకికవాదం తదితర అంశాలపై కవులు కవిత్వాలు పాటలు, ఉర్దూ షాయరి వినిపించాలని వారు కోరారు.

తెలంగాణలో కులవృత్తులకు గుర్తింపు : మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే కుల వృత్తులకు గుర్తింపు వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎనుగొండ సగర కమ్యూనిటీ హాల్లో సగర సేవా సమితి ఆధ్వర్యంలో సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. సగర కులవృత్తులను గుర్తిం చేందుకు హైదరాబాదులో ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వచ్చిన తర్వాతే మిషన్ భగీరథుని జయంతి అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు రోజు త్రాగునీరు అందించే ప్రాజెక్టుకు మిషన్ భగీరథ పేరు పెట్టామన్నారు. విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థుల కోసం గురుకులాలు ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్రం మన తెలంగాణ అనేవారు అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఇంచార్జి చైర్మన్ కే వెంకటయ్య, జెడ్పీటీసి ఇంద్రయ్య సాగర్, జోగులాంబ గద్వాల అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు, జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, సగర సంఘం నాయకులు ప్రణీల్ చందర్, మారుతి సాగర్, శేఖర్, పద్మావతి, ముత్యాల హరికిషన్, సత్యం సాగర్, పర్వతాలు, పాల్గొన్నారు.



రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మూడు గంటలే కరెంటు
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ- మిడ్జిల్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతు లను రాజులు చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాజకీయాల కతీతంగా పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని బైరంపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం, క్రీడా ప్రణంగం, వాటర్ ట్యాంక్, ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. సర్పంచ్ మల్లమ్మ బీరయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మూడు గంటల కరెంటు ఇస్తుందని బీఆం ఎస్ పార్టీకి ఓటు వేస్తే 24 గంటలు కరెంటు ఉచి తంగా ఇస్తుందని మూడు గంటల నుంచి కాంగ్రెస్ పార్టీ కావాలో రైతుల అభివృద్ధి కోసం పనిచేసే టీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో ప్రజల నిర్ణయిం చుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని లక్ష్యంతో గ్రామాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. గతంలో బైరంపల్లి కి రావాలంటే రోడ్డు లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేశారని తెలిపారు. లక్ష రూపాయల రుణమాఫీ ప్రభుత్వం చేసిందని రైతుల పక్షాన నిలబడిన ప్రభుత్వానికి అండగా నిలవాలని రైతులను కోరారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తాలేదని అయినా రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గృహలక్ష్మి పథకం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. అనంతరం వేముల గ్రామపంచాయతీ పరిధిలోని తండాలో గిరిజనులు ఏర్పాటుచేసిన తీజ్ ఉత్సాహలో పాల్గొన్నారు. తాండకు వచ్చిన ఎమ్మెల్యేకు డప్పు వాయిద్యాలతో గిరిజనులు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల చెందిన యువకులు టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు రోజుల్లో యువకులే కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్లు యాదయ్య, జడ్పీటీసీ శశిరేఖ బాలు, ఎంపీపీ బరిగల సుదర్శన్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, సత్యం గుప్తా, జైపాల్ రెడ్డి, కాదయ్య, శివప్రసాద్, బంగారు, బీమ్ రాజ్, నవీనాచారి, సుకుమార్, వెంకటయ్య, మంగలి నరసింహ, భాస్కర్ నాయక్ ,లక్ష్మణ్ పవర్, తిరుపతి నాయక్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వర్షం రాకా.. పంట పండక ..

- పెట్టుబడి పెట్టాము.. ఆకాశం వైపు చూస్తున్నాం
- రైతన్నను ఆదుకునే నాథుడే కరువు
- ప్రభుత్వం ఇచ్చిన పరిహారం ఏ మూలకు సరిపోవన్న రైతున్న



నవతెలంగాణ- బాలానగర్

ఈ సంవత్సరంఖరీఫ్ సీజన్లో వర్షాలు అతిగంగా వస్తాయని రైతులు ఆశాతో ఏదురుచూశారు. జులై చివరి వారంలో విత్తనాలు రసాయన ఎరువులు తెచ్చి తుంబురు వర్షంలో సాగు చేశారు. పది రోజులు వరకు కురిసిన వర్షం కలుపు మలుపు ఒకేసారి రావడంతో రైతన్నలు కలుపు తీయలేని పరిస్థితిలో గడ్డి మందు పిచికారి చేశారు. అయిన మొక్కజొన్న జొన్న, కంది తదితరుల పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఈ సంవత్సరం అధికంగా వర్షాలు వస్తాయని రైతులు అధికంగా పంటలను సాగు చేశారు. వరుడు కరుణించక పోవడంతో సాగుచేసిన ఫైర్లన్నీ మండుటెండలకు మాడిపోయాయని రైతులు తెలిపారు. దీంతో రైతన్నలు ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం కంటే బయట తెచ్చినది ఎక్కువ డబ్బు లేనని రైతన్నలు తెలిపారు . ఈనెల 11వ తేదీన మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు సభాధ్యక్షులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఫైర్లు పూర్తిగా ఎండిపోయాయి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అయితే పూర్తిగా నష్టపోతే పరిహారం అందిస్తాము అని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. దీంతో అనేక మంది రైతులు కోళ్ల ఫారాలకు పలుగురాళ్ల గుట్టలకు .రోజువారి కూలీల అడ్డమీది కూలీలకు పనులకు వెళ్తున్నట్లు రైతులు తెలిపారు

కరెంట్ కష్టాలు

- కరెంట్ సరిగా రాక .. రైతున్నఇబ్బందులు
- ఎండుతున్న పొలాలు
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

నవతెలంగాణ -మహమ్మదాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల త్రీఫేజ్ కరెంటు అందిస్తున్నామని, కరెంటు కష్టాలు ఎక్కడ లేవని చెపుతుంటే మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్, గండీడ్ మండలంలోని పాలు గ్రామాల్లో రైతులు కరెంట్ సమయానికి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు... వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం పరిధిలోని పుట్టాపహాడ్ ..సబ్ స్టేషన్ నుంచి ఉమ్మడి గండిడ్ మండలంలోని పాలు గ్రామాలకు కరెంట్ సరఫరా అవుతుంది. పగలు పూట కరెంట్ తీవ్ర కోతలు విధిస్తున్నారు. ఇంత జరుగుతున్న దీనిపై రైతులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సబ్ స్టేషన్ లో ట్రాన్స్‌పార్మర్స్ ఇక పని చేయడం లేదని అందుకే కరెంటు కోతలు విధిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కరెంట్ సరిగా రాక వరి సాగుచేసేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. గత పది రోజుల నుంచి పగలు పూట... నాలుగైదు గంటలు కూడా పూర్తిస్థాయిలో కరెంట్ సరఫరా ఉండడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకపోయిన తమ సమస్య పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించాలని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.



నేటి నుంచి త్రీఫేజ్ కరెంట్ సమస్య తీరుతుంది.

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టాపహాడ్ సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్‌పార్మర్ నడువడంలేదు. అందువలన పాలు గ్రామాలలో త్రీఫేజ్ కరెంట్ సరిగా సరఫరా కాకపోవడం వాస్తవం.రిపేర్ చేశారు. నేటి నుంచి త్రీఫేజ్ కరెంట్ సమస్య తీరుతుంది.

- విద్యుత్ శాఖ అధికారి సత్యం మహమ్మదాబాద్ మండల

కరెంట్ సరిగా రాక ఇబ్బంది పడుతున్న రైతులు

మండల పరిధిలోని జగ్గంపల్లి, గువ్వని కుంట తండా, గాదిర్యాల్, ఏల్కి చెరువు తండా... గండిడ్ మండలం పరిధిలోని రుసుంపల్లి, చిన్న వార్వల్, పెద్ద వార్వల్, సాల నగర్ గ్రామాలలో కరెంట్ కోత సమస్య తీవ్రంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలు పరిష్కరించడం లేదంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కనీసం 12 గంటలైనా కరెంటు సరఫరా చేయాలని కోరుతున్నారు. లేదంటే కరిగేట్లు వేసిన వరి నాట్లు ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

పగలుపూట నాలుగైదు గంటలు కూడా ఉండటం లేదు



గత పది రోజులుగా కరెంట్ సరిగా రావడం లేదు, కరెంట్ వస్తుంది పోతుంది. గంటసేపట్లో రెండు మూడు సార్లు పోతుంది. ఇప్పటికీ నాలుగు ఎకరాలు కరిగేట చేసిన కరెంట్ సరిగా లేక మొత్తం పల్లెలో పసింది. కరెంటు సమస్యలను పరిష్కరించాలి కనీసం 12 గంటలైనా పగలుపూట కరెంటు ఇవ్వాలి

చాకలి కృష్ణయ్య ,రైతు గాదిర్యాల్ గ్రామం



విద్యుత్ ఘాతంతో ఆవు మృత్యువాత

నవతెలంగాణ- వీపనగండ్ల.

విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వీపనగండ్ల గ్రామానికి చెందిన జుర్రు నారాయణ వ్యవసాయ పొలంలో వేరుశనగ సాగు చేశారు. అడవి పందులు బెడద వల్ల పంట రక్షణ కోసం విద్యుత్ కరెంట్ షాక్ చేసు చుట్టూ వైర్లు ఏర్పాటు చేశారు. సమీపంలో ఉన్న మధుగని ఎల్లయ్య కు సంబంధించిన గొర్రెల మందలో ఉన్నా ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి మృత్యువాత పడిందని తెలిపారు. సుమారు 30 వేల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు . చెందిన అవును పశువైద్య సిబ్బంది పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదించడం జరుగుతుందని పశు వైద్య సిబ్బంది శివాజీ పేర్కొన్నారు

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



శిథిలావస్థలో దేవాలయం



నవతెలంగాణ- రేవల్లి

నాగపూర్ గ్రామంలో రాముల వారి దేవాలయం పైకప్పు ఇనుప చూవలు తేలి గుడి శిథిలావస్థకు చేరింది. భక్తులు దైవ భక్తితో చుట్టు ప్రదర్శనాలు కోసం తిరగాలంటే ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందని భక్తులు భయందోలనకు గురవుతున్నారు.

కంచిరావుపల్లి తండాలో జనసేన జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బెర్ మండలం కంచిరావుపల్లి తండా గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుపుకున్నారు. జనసేన పార్టీ వనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముకుంద నాయుడు పాల్గొని జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ముకుంద నాయుడు మాట్లాడుతూ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టిన గ్రామ యువ నాయకులు రాజు నాయక్‌కి అభినందనలు తెలిపుతూ జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీ పురోభివృద్ధికి కష్టపడి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన రాజకీయ శక్తిగా మారడం తథ్యమన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. యువత అందరూ జీరో బడ్జెట్ పాలిటిక్స్ వైపు అడుగులు వేసి నూతన రాజకీయ వ్యవస్థ దిశగా ప్రయాణం చేస్తూ కొత్త తరం యువకులకు ప్రాధాన్యత కల్పిస్తున్న జనసేన పార్టీకి అండగా నిలవాలి అని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికలు లక్ష్యంగా ఇప్పటి నుంచే గ్రామ స్థాయిలో యువకులు బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు మరియు జిల్లా నాయకులు ఉత్తేజ్ , ఆర్. కె. రామకృష్ణ , శ్రీనివాసులు గౌడ్ , కంచిరావుపల్లి తండా గ్రామ నాయకులు రాజు నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, గోపాల్ , రాజు , శివ , బాల్య నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెరవేరుతున్న దశాబ్దాల కల

- వాగుపై బ్రిడ్జి,బీటి రోడ్డు నిర్మాణానికి 2.56 కోట్ల నిధులు మంజూరు
- గుండాల వాగు దగ్గర బాణ సంచాలు పేల్చి హర్షం
- బీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు



నవతెలంగాణ- పెబ్బేరు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవతో రాష్ట్రప్రభుత్వం వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరుమండలంలోని రంగాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామిగుడి దగ్గర ఉన్న గుండాల వాగు బ్రిడ్జి నిర్మాణం రంగాపూర్ నుంచి రాంపూర్ బీటీ రోడ్డు నిర్మాణానికి2.56 కోట్ల నిధులు మంజూరు చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రంగాపూర్ వాల్మీకి గుడి దగ్గర చేసిన వాగ్దానాన్ని ఆదివారం పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయించారు. అవసరమైన ప్రతి పని పూర్తి చేయడానికి తను నిరంతరం కృషి చేస్తానని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రంగాపూర్ వాగు వంతెన బ్రిడ్జికి రంగాపూర్ నుంచి రాంపూర్ బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి చిత్రపటాని మధ్యన పెట్టుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎన్ కృష్ణారెడ్డి, జెడ్పిటిసి పద్మ వెంకటేష్, సర్పంచ్ గట్టయ్య,ఎంపీటీసీ రామచంద్రమ్మ,వాసుదేవారెడ్డి, ఉపసర్పంచ్ చంద్రకళ బుచ్చన్న,మిద్దె రాములు, వాగు నీటి ప్రవాహం దగ్గర జై తెలంగాణ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, భాణ సంచాలు కాల్చారు. నెరవేరుతున్న దశాబ్దాలకల చూసి బీఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో తెలుగు శాంతయ్య, బోయరాముడు,నక్క భగవంతు, మిద్దెగోవిందు,ఎల్ల స్వామి, చెన్నరాయుడు, బొజ్జన్న, కృష్ణ, ఆంజనేయులు,సంపత్ కుమార్,కర్నాకర్ రామాంజనేయులు, లక్ష్మన్న, నాగరాజు,శివ,పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి భాస్కర్,బీసన్న మరికొందరు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద హర్షం వ్యక్తం చేశారు.

నాగిళ్ల చివరి ఆయకట్టుకు నీళ్ళు ఎప్పుడు అందిస్తారు..

నవతెలంగాణ- వెల్దండ

డి 82 కాల్వ ద్వారా మాడుగుల మండలం నాగిళ్ల చివరి ఆయకట్టు సాగునీరు ఎప్పుడు అందిస్తారో కల్వకుర్తి ఎమ్మెల్యే చెప్పాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి ప్రశ్నించారు. మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి మాట్లాడుతూ.. 2017 సంవత్సరంలో కల్వకుర్తి పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు సంవత్సరంలోగా చివరి ఆయకట్టు నాగిల్ల వరకు నీరందిస్తానని ప్రజలకు హామీలు ఇచ్చారని , ఏడేండ్లు గడుస్తున్నా నేటి వరకు నాగిళ్ల వరకు సాగునీరు అందలేదని ఆచారి అన్నారు. వెల్దండ మండలం గుండాల గ్రామమైన సాగినీరు దాటిందా ఆచారి ప్రశ్నించారు. నేను కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఉంటే ఇప్పటికే 10,000 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా తీసుకొచ్చేవారని ఆచారి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ఓట్ల రాజకీయాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో విజేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు బాలస్వామి , నాయకులు సంతోష్ చారీ , శ్రీనివాస్ చారీ,యాదయ్య , మల్లేష్ , జంగయ్య , ఉమేష్ ,తదితరులు ఉన్నారు.

గృహలక్ష్మి పథకం.. అందరికీ.. ?

నవతెలంగాణ- రాజాపూర్

రాష్ట్రంలో గృహలక్ష్మి పథకం ద్వారా వంద శాతం రాయితీతో ప్రభుత్వం ఆర్థికసాయం ప్రకటించింది.ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. ఈ పథకం కింద రాష్ట్రంలో మొత్తం నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూరనున్నదని అధికారులు చేప్తున్నారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందించే గృహలక్ష్మి పథకం కింద అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈ వందశాతం రాయితీతో ప్రభుత్వం ఆర్థికసాయం అందించనున్నది తెలిపారు. స్టేట్ రిజర్వ్ కోటాలో 43వేలు.. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మందికి గృహలక్ష్మి పథకం కింద లబ్ధి చేకూరనున్నది. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో, జీహెచ్ఎంసీలో కమిషనర్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి అమలు కానున్నదని నోడల్ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆర్సీసీ ఇళ్లు ఉన్న వారికి, 59 ఉత్తర్వు కింద లబ్ధి పొందిన వారికి అవకాశం లేదని స్పష్టం చేసింది.పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ.. నివేదికలు పంపాలని కలెక్టర్లకు ఆదేశాలు ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు పదిశాతం, బీసీ- మైనార్టీలకు 50 శాతానికి తగ్గకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపింది.మీసేవ ద్వారా సదరు కార్యాలయాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పది రోజుల్లోగా వాటిని పరిశీలించి ఈ నెల 25వ తేదీన ఇళ్లను మంజూరు చేయనున్నారు.

వనపర్తిపై వరాల జల్లు

- సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి పై వరాల జల్లు కురిపించింది. వివిధ రకాల పనులకు భారీగా నిధులు మంజూరు చేసింది. నియోజక వర్గంలోని 9 వంతెనల నిర్మాణానికి రూ.40.50 కోట్లు కేటాయించింది. ముఖ్యమంత్రి నిధుల నుండి వనపర్తి పెబ్బేరు రహదారికి రూ.48.50 కోట్లు విడుదల చేసింది. కేడీఆర్ పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, బాలుర, బాలికల నూతన భవనాల నిర్మాణం కోసం రూ.22 కోట్లు ప్రకటించింది. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.15 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుండి నూతనంగా 13 గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.21.30 కోట్లు కేటాయించింది.వనపర్తి - ఘణపూర్ రహదారిలో 2, పెబ్బేరు - యాపర్ల రహదారిలో 2, గోపాల్ పేట - నాగర్ కర్నూలు రహదారిలో 1, పెద్దమందడి - జాతీయ రహదారి 7 మీద 4 వంతెనల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. పెద్దమందడి మండలం మణిగిల్ల - బుగ్గపల్లి తండాల మధ్యన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.50 కోట్లు, పెద్దమందడి మండలం దొడగుంటపల్లి - అంకూరు నూతన రహదారికి రూ.90 లక్షలు కేటాయించింది. అలాగే గోపాల్పేట మండలం గొల్లపల్లి - రేవల్లి రహదారికి రూ.1.80 కోట్లు, శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలో సెంటర్ 2 నుండి 3 వరకు రహదారికి రూ.1.25 కోట్లు కేటాయించింది. శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి - శ్రీరంగాపూర్ రహదారికి రూ.1.30 కోట్లు, పెబ్బేరు మండలం తిప్పాయపల్లి - గుమ్మడం క్రాస్ రోడం వరకు రహదారి నిర్మాణానికి రూ.1.85



కోట్లు విడుదల చేసింది. పెబ్బేరు మండలం రంగాపూర్ - రాంపూర్ రహదారి నిర్మాణానికి రూ.2.56 కోట్లు, పెబ్బేరు మండలం రాంపూర్ - రామన్నపేట రహదారికి రూ.1.52 కోట్లు, పెబ్బేరు మండలం బున్యాదిపూర్ - పెబ్బేరు రహదారికి రూ.60 లక్షలు కేటాయించింది. ఘణపురం మండలం అప్పారెడ్డిపల్లి రహదారికి రూ.50 లక్షలు, సోళీపూర్ - కోతులకుంట తండా రహదారికి రూ.50 లక్షలు, కొత్తపల్లి రహదారికి రూ.45 లక్షలు కేటాయించింది. వనపర్తి పెబ్బేరు రహదారి నుండి పై గడ్డ నుండి పెద్దగూడెం తండా మీదుగా రహదారికి రూ.1.30 కోట్లువడుదల చేసింది. మొత్తం నియోజక వర్గంలోని వివిధ రకాల పనుల కోసం రూ.147.30 కోట్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అవసరమైన ప్రతి పని పూర్తి చేయడానికి నిరంతరం కృషిచేస్తున్నానని సాయి శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. వనపర్తిని అభివృద్ధిలో ముందంజలో నిలపడమే నా లక్ష్యమని ప్రకటించారు. వనపర్తి అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంత్రి నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజలు, ప్రగతి కోసమే బీఆర్ఎస్

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి

రాష్ట్ర ప్రజలు ప్రగతి కోసం భారత్ రాష్ట్ర సమితి ఏర్పడిందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో పెద్దమందడి మండలం వెల్టూరు మల్లికార్జున కురుమ సంఘం వాసులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లేష్, చిన్నఊశన్న, యాదయ్య, రాము, సాయన్న తదితరులు 55 మంది మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ గ్రామాన అభివృద్ధి, గడప గడపకూ సంక్షేమం అందుతుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ చేయూతనిస్తుందన్నారు. సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం అని మంత్రి చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆసరా ఫించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సంక్షేమ గురుకుల పాఠశాలలు, పేదలకు ఇళ్ల (డబుల్ బెడ్ రూమ్), వెనుకబడిన తరగతుల (%దీజ%) సమాజానికి ఆర్థిక సహాయ కార్యక్రమం, ఆరోగ్య లక్ష్మి, దళితబంధు పథకాలు తెలంగాణలో తప్ప మరెక్కడా కానరావని మంత్రి వివరించారు. దేశానికి ఆదర్శంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరంటు, రైతు బీమా, రైతుబంధు పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ ఆచరిస్తున్నదని, దేశం అనుసరిస్తున్నదని మంత్రి చెప్పారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు. శనివారం ఏదులలో రైతన్నల సంబరాలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లకు ఆగస్టు 16 చివరితేది

నవతెలంగాణ కందనూలు

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు ఆగస్టు 16 చివరితేది అని నాగర్ కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు, కావున ఇంటర్,ఐటిఐ, ఏదైన రెండేళ్ళ డిప్లోమా కోర్సు పూర్తిచేసిన వారు డిగ్రీకి ధరఖాస్తుచేసుకోవలన్నారు, ముఖ్యంగా చదువు మధ్యలోనే ఆపేసిన గృహిణులు,యువతి యువకులు,ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవలని మరింత సమాచారం కోసం 7382929779 నంబర్ సంప్రందించాలన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం ప్రారంభమైంది..

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

అవినీతి అక్రమాలకు భూ కబ్జాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని.. ధరణి పేరుతో ఎన్నో భూకబ్జాలు.. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన భూములు కబ్జాలు చేసి ఎంతోమంది జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి అధ్యక్షతన చేపడుతున్న ప్రజాహిత పాదయాత్రలో భాగంగా ఊర్కొండ మండలంలోని జకినాలపల్లి నుండి ఊరుకొండ పేట, ఊరుకొండ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికి మహిళా మణులు హారతి ఇచ్చారు. అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ.. ఊరుకొండ మండల కేంద్రంలో ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలు లేవు.. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ కనీసం హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. నాడు డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు 5 లక్షలు ఇస్తామని.. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఐదు లక్షలు కాస్త మూడు లక్షలు గా మార్చారని దుయ్యబట్టారు. కల్లబొల్లి కథలు చెప్పి.. అమలు చేయని ఎన్నో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవాలు చేయడం తప్ప తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు 4వేల వృద్ధాప్య పింఛన్, రెండు లక్షల రైతుల రుణమాఫీ, రైతుబంధు ఎకరానికి 15వేలు, 500 కి గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఊరుకొండ మండలంలో అభివృద్ధికి నోచుకోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అనంతరం ప్రజాహిత పాదయాత్ర ప్రారంభమై 250 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఊరుకొండ బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి.. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రబ్బాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, గోపి నాయక్, కుంభగోని వెంకటయ్య గౌడ్, రమేష్ నాయక్, సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అయ్యుబ్ పాషా, కంఠం విజయ్, సమ్మి, గోపాల్, మల్లేష్, యాదయ్య, గణేష్, దయాకర్, కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో ఏ పని చేయాలన్న అతనే కాంట్రాక్టర్...?

- అన్ని శాఖలలో పనులకు ఎమ్మెల్యే అనుచరుడే కాంట్రాక్టర్

నవతెలంగాణ - అచ్చంపేట

ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అచ్చంపేట ఈ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు భవనాలు, సిసి రోడ్స్ , సైడ్ డ్రైనేజీలు, మిషన్ భగీరథ పనులు ఇలా ఏ పనులు చేయాలన్న ఎమ్మెల్యే అనుచరుడు రాజేశ్వర్ రెడ్డి పనులు చేయడం జరుగుతుంది. ఈమధ్య కాలంలో గ్రామపంచాయతీలకు సిసి రోడ్లు మంజూరయ్యాయి. వాస్తవానికి గ్రామపంచాయతీ సర్పంచ్ లేదా గ్రామంలోని ఆర్థికంగా ఉన్న వ్యక్తులు ఈ పనులు చేయవలసి ఉంటుంది కానీ సర్పంచులు ఆర్థికంగా లేకపోవడం వల్ల గ్రామ పంచాయతీలలో సీసీ రోడ్లు కూడా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. మండల పరిధిలోని సింగారం గ్రామ సమీపంలోని దుందుభినది పైన చెక్ డ్యామ్ దాదాపు రెండు కోట్ల పైగా కాంట్రాక్టు ఇతనే చేశాడు.. మిషన్ భగీరథ పథకంలో వాటర్ ట్యాంకులు, చెంచు పెంటలలో ఇంటింటికి పైపులైను పనులు కూడా ఇతని చేశాడు. పెద్ద తండా, సింగారం, చందాపూర్ ఇలా మరో మూడు గ్రామ పంచాయతీలో 30 లక్షల పైగా సీసీ రోడ్లు వేసినట్లు సమాచారం. ఉంది. గ్రామపంచాయతీ తీర్మానం చేసినందుకు ఊర్లో సీసీ రోడ్లు వేయడానికి అవకాశం ఇచ్చినందుకు సర్పంచ్ లకు కొంత కమిషన్ ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యే సహకారంతో కాంట్రాక్ట్ వ్యవస్థలో రాజేశ్వర్ రెడ్డి రారాజుగా ఎదుగుతున్నారని ప్రతిపక్ష నాయకులు చర్చించుకుంటున్నారు. ఆన్లైన్ కాంట్రాక్ట్ పనులు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులుకు వచ్చిన. వారికి అడిగినంత కమిషన్ ఇచ్చి ఇతను పనిచేయడంలో దిట్ట. అధికార పార్టీకి చెందిన నాయకుడు కాంట్రాక్టు పనులు చేయడం ద్వారా అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, పనులలో నాణ్యత లోపించినప్పటికీ అధికారులు గమ్మున ఉంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల లాభనష్టాలపై చర్చించండి



- ఎస్‌డబ్ల్యూఎఫ్ వనపర్తి డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య

నవ తెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ్‌ని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసుకున్న సందర్భంగా టి ఎస్ ఆర్ టి సి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో అధ్యయనం చేసి కార్మికులకు లాభనష్టాలను తెలుసుకొని వచ్చిందని, ఉద్యోగుల లాభనష్టాలపై ఆర్టీసీ ఉద్యోగులంతా చర్చించి పలు సూచనలు చేయాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ వనపర్తి డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య. అధ్యక్షులు జె .వి. స్వామి లు ఉద్యోగులను కోరారు. ఏపీలో అధ్యాయం చేసిన అంశాలపై రాష్ట్ర కమిటీ విన్నవించిన లేఖను వారు ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్ ల గురించి టీఎస్ఆర్టీసీ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖను వనపర్తి డిపో ముందు విడుదల చేసి డిపో మేనేజరుకు , ఉద్యోగులకు టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి డిపో కమిటీ పంపిణీ



చేసిందని తెలిపారు. ఉద్యోగులకు లేఖను వాట్సప్ గ్రూపులలో పంపించామన్నారు. ఉద్యోగులు చదివి ఇంకా ఏమైనా సూచనలు ఉంటే అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ప్రచార కార్యదర్శి ఏ. క్రాంతి కుమార్, రీజియన్ నాయకులు ఎండి ఖయ్యూం, డిపో సహాయ కార్యదర్శి బి కృష్ణయ్య, నాయకులు కె శ్రీనివాసులు, కె. కురుమయ్య, నాగేశ్వర్ రెడ్డి, నారాయణ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో..లోపించిన పారిశుద్ధ్యం

- ప్రబలుతున్న ఈగలు దోమలు
- అంటువ్యాధులు విసజ్వరాల బారిన ప్రజలు
- పట్టించుకొని పాలకులు

' గ్రామాలలో పారిశుధ్యం పేరుతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ.. గ్రామాలలో నేడు అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామీణ ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య తెలంగాణగా మారుతుందని అందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని నాయకులు వివిధ సందర్భాలలో ప్రకటించుకున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిని ఎమ్మెల్యే స్థాయి గాని స్థానిక నాయకుల చొరవ గాని లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు విస్మయం వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం గ్రామాలలో నెలకొన్న పరిస్థితులపై ' నవతెలంగాణ కథనం.

నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని ఆయా గ్రామాలలో పారిశుధ లోపించి ఈగలు దోమలు ప్రబలుతున్నాయని తద్వారా మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధుల బారిన పడవలసి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు ఇంటి పరిసర ప్రాంతాలలో నిలిచిన నీటి గుంటలలో ఈగలు దోమలు పెరుగుతున్నాయని పారిశుధ్య కార్మికులు ఎవరు రాకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయని కనీసం నీటి గుంటలలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని ఇంటి ముందర చెత్తను తీసుకుపోయేందుకు గ్రామపంచాయతీ



(ఫైల్ ఫోటో)

సిబ్బంది గాని ఎవరు రావడంలేదని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడంతో వీధులన్నీ చెత్త చెత్తగా మారాయని అంటున్నారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించినట్లయితే గ్రామాలలో పారిశుద్ధ్యం నెలకొంటుందని లేనిచో అనారోగ్యాలు అంటువ్యాధులు అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో పేరుకుపోయిన పారిశుద్ధ్యం పట్ల ఆయా గ్రామాల సర్పంచ్లకు కార్యదర్శులకు ప్రజలు ఫోన్ల ద్వారా చెత్త పేరుకుపోయిందని నీటి నిల్వలు పెరిగిపోయాయని డ్రైనేజీలు నిండిపోయాయని ప్రతిరోజు ఫోన్ల ద్వారా తెలియజేస్తున్నప్పటికీ వారు సమాధానం దాటవేస్తూ వహిస్తున్నారని అంటున్నారు. గ్రామాలలో పరిశుద్ధం పట్ల చర్యలు తీసుకొని గ్రామీణ ప్రజల ఆరోగ్యాలను మెరుగుపరచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సీఎంను ఆదర్శంగా తీసుకోవాలి

- బీఎంపీ పార్లమెంట్ ఇంఛార్జ్ గడ్డం విజయ్



నవతెలంగాణ-తాడూర్

సీఎం కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకోవాని బీఎంపీ పార్లమెంట్ ఇంఛార్జ్ గడ్డం విజయ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోకాపేట భూములనమ్మి సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తున్నారన్నారు. వట్టెం సభలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడిన విషయం గూర్చి గడ్డం విజయ్ స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భూములను అమ్మి రైతులకు రుణమాపి చేస్తున్నారని, ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కూడా తన దగ్గర ఉన్న సొంత భూములను అమ్మి నియోజకవర్గంలో ఇంటిస్థలం లేని పేదల కోసం గ్రామాలలో ప్రైవేటు భూములను కొని అయినా సరే పేదలకు ఇంటి స్థలాలకు ఇవ్వాలన్నారు. జాగా ఉన్న వారికి ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షలతో పాటు రెండు లక్షలు అధనంగా ఇచ్చి ఐదు లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దళితులకు కనీసం ఒక ఎకరం భూమి అయిన ఇచ్చి, అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం ఐటి సంస్థలను, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయాలన్నారు. కేజీ టు పీజీ విద్యలాంటి పథకాలను తీసుకొచ్చి ప్రతిపక్షాల నోర్లు మూయించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోవాలని కోరారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ -కల్వకుర్తి

ఊరుకొండ మండల కేంద్రంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టేకులపల్లి వెంకటయ్య కుటుంబ సభ్యులను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం పరామర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఏ కుటుంబానికి రాకూడదని ఆయన అన్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఆనంద్ కుమార్, సంజీవ్ కుమార్, భూపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, రాములు యాదవ్, పడకండి వెంకటేష్, తదితరులు ఉన్నారు.

20న ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-కొల్లాపూర్

ఈనెల 20న 'నేషనల్ సైంటిఫిక్ టెంపర్ డే' సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైన్స్ మీద అవగాహన పెంచేందుకు ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కొల్లాపూర్ మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు జితేందర్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పర్వతాలు, కొల్లాపూర్ డివిజన్ బాధ్యులు రమణ, డివిజన్ కోశాధికారి మధుసూదన్, ఎన్‌జీఓ సంస్థల బాధ్యులు కేతపోగు మహేష్, తిరుపతి నాయక్, దాస్ పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ



నవతెలంగాణ-తాడూరు

మండల కేంద్రంలో ఆదివారం తాడూర్ గ్రామానికి చెందిన 12మంది లబ్దిదారులకు వెటర్నరీ డాక్టర్ రాజేష్ రెండో విడత గొర్రెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు గొర్రెలను పెంచుకొని తమ కుటుంబాలు అభివృద్ధి చెందే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందన్నారు. అధికారులు తమ గొర్రెలను ఆరోగ్యమంతమైన వాతావరణంలో పెంచుకొని ఎలాంటి రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పశువైద్య ఆస్పత్రిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు రామస్వామి, రాములు, బచ్చన్న, మల్లయ్య, రాములమ్మ, బాలయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకు లు, మహిళలు చింతలపల్లి గ్రామం నుంచి ట్రాక్టర్‌లు, ఇతర వాహనాలపై ర్యాలీగా కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో చింతలపల్లి గ్రామ నాయకుల అధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జూపల్లి హయంలోనే కొల్లాపూర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిం దని, జూపల్లి నాయకత్వంలో పని చేయాలనే కృషితో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌నీ అధికారంలోకి తీసుకువచ్చి సోనియా గాంధీ రుణం తీర్చుకో వాలనే దృఢ సంకల్పంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేనీ అభిలాష్‌రావు, మండల చింతలపల్లి గ్రామ ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

అరుణాచలం యాత్రకు ప్రత్యేక బస్సులు

నవ తెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా, పరిసర గ్రామాల భక్తులకు శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని ఆగస్టు 29న నాగర్‌కర్నూల్ డిపో నుంచి రాత్రి 9గంటలకు సూపర్ లగ్జరీ బస్సు అరుణాచలం యాత్రకు బయలుదేరుతుందని నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ టి.దేవరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం చేయించుకొని ఆగస్టు 30న అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు. భక్తుల గిరిప్రదక్షిణ అనంతరం తిరుగు ప్రయాణం ఆగస్టు 31 సాయంత్రం 4గంటలకు బయలుదేరి నాగర్‌కర్నూల్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఇట్టి బస్సుకు చార్జీ పెద్దలకు రూ.3210, పిల్లలకు రూ.2110గా నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోనగలరని నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ తెలిపారు.

కార్మికులను వేధిస్తే సహించేది లేదు

నవతెలంగాణ -కల్వకుర్తి

గ్రామపంచాయతీ కార్మికులను అధికారులు వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో అంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని దాదాపు 35 రోజులపాటు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేశారన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీతో కార్మికులు తాత్కాలికంగా సమ్మెను విరమించారని ఆయన గుర్తు చేశారు. అధికారులు గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని



ఆయన అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి లేని వేధింపులు గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల నుంచి ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, పంచాయతీ కార్మికులు మైసమ్మ, పరుశరాములు, మల్లేష్, హనుమంతు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో న్యాయం గెలిచింది..

- కేసీఆర్‌కు రైతులే అండగా ఉంటారు
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-వెల్దండ

పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు నిర్మించకుండా ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచిందని శాసన మండలి సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే గిట్టని వారు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఎలాగైనా ఆపాలని దురుద్దేశంతో ట్రిబ్యునల్‌లో అనేక కేసులు వేసినా చివరికి న్యాయం ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన నిలిచిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి పాలమూరుతో పాటు నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల రైతన్నలకు సాగునీటి ఆవశ్యకత లభిస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతులకు లక్షల ఎకరాలకు సాగునీటి అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రధానంగా కల్వకుర్తి నియోజకవర్గం ఇప్పటికే సాగునీరు చేరుతుందన్నారు. డీ 82 కాల్వ ద్వారా నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు ప్రాంతమైన నాగిళ్ల వరకు నీళ్లు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదంటే నాలాంటి ప్రజాప్రతినిధుల అలసత్వం వల్లే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పనిచేస్తుందన్నారు. ప్రజల బాగుకోసం ముఖ్యమంత్రి నిర్విరామంగా పాటుపడుతున్నారన్నారు. తెలంగాణలో చేస్తున్న సంక్షేమ పాలన మూడవసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేస్తుందని ఎమ్మెల్సీ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కావలసిన నీటిపారుదల శాఖలను, పరిశ్రమలు, ఐటీ ప్రాజెక్టుల ఏర్పాటులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ధైర్యసహసాలు, ముందుచూపు ధోరణి కారణమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు రావాలని అడ్డంకులు సృష్టించద్దని సూచించారు. ఈ సమావేశంలో లండ బీఆర్ఎస్ అధ్యక్షుడు యేన్నం భూపతిరెడ్డి, వెల్దండ సింగిల్విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఆనంద్ కుమార్, షన్వాజ్ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు జంగయ్య యాదవ్, అలీ, సర్పంచులు రామకృష్ణ, పత్యా నాయక్, రామచంద్రారెడ్డి, భీరయ్యా, కుమార్ నాయక్, హరికిషన్ నాయక్, రాజశేఖర్, నారాయణ, రాజు యాదవ్ ఉన్నారు.

తండాల అభ్యున్నతికి కేసీఆర్ పెద్దపీట..

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే తండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి తండాల అభ్యున్నతికి కృషి చేసిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండల పరిధిలోని శంకర్ కొండ తండా గ్రామపంచాయతీ కన్యబాబు తండాలో రూ. 14లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్సీ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ నిధులు రూ.9లక్షలు, పరిషత్ వైస్ చైర్మన్ బాలజీసింగ్ నిధులు రూ.5లక్షలతో తండావాసులకు కావాల్సిన సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గిరిజన ప్రజల అవసరాల తగ్గట్టుగా పాలన సాగిస్తుందన్నారు. వారి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలతో వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. తండాకు విచ్చేసిన ఎమ్మెల్సీ నారాయణరెడ్డికి తండావాసులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కోమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోతిలాల్ నాయక్, ఉప సర్పంచ్ రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జంగయ్య యాదవ్, శేఖర్, సర్పంచులు రామచంద్రారెడ్డి, రామకృష్ణ, శంకర్ నాయక్, రాజశేఖర్, ఝాన్సీరామ్, రాజు, చందు ఉన్నారు.



అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కొల్లాపూర్

అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సీనియర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ముఖ్య అనుచరుడు ఏళ్లేని నరసింహరావు, 30మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని



చూసి వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్‌ను నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్ కోసం పనిచేయాలన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుపోదమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు హర్షణ యువసేన నాయకులు వెంకటకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు సురేందర్, శ్రీనివాసులు, కురుమయ్య, తిరుపతయ్య గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సాలయ్య, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పెద్దకొత్తపల్లి మండలం కొత్త యాపట్ల గ్రామం కాంగ్రెస్ జూపల్లి వర్గానికి చెందిన కొత్త యపట్ల గ్రామపంచాయతీ 6వ వార్డు సభ్యులు బోల్లే దామోదర్, కొత్త యాపట్ల కాంగ్రెస్ అధ్యక్షులు సంగెం శ్రీశైలంతో పాటు 100మంది నాయకులు కొల్లాపూర్ క్యాంప్ ఆఫీసులో బీఆర్ఎస్‌లో చేరారు. కోడేర్ మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన జూపల్లి వర్గం కాంగ్రెస్ చెందిన 30మంది ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పీఆర్సీ ప్రకారం వేతనాలు అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకంలో దాదాపు 16వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ పీఆర్సీ ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎస్.మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం లో మిషన్ భగీరథ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి తాగునీరు ఇవ్వాలని తలపెట్టిన మిషన్ భగీరథ పథకం విజయవంతం కావడానికి అధికారులతో పాటు కార్మికులు తీవ్రమైన శ్రమ, కృషి నెలకొని ఉందన్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ నేడు మిషన్ భగీరథగా మారిన తరువాత ఏజెన్సీలకు కట్టబెట్టడంతో కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడమే కాక తమ ఇష్టానుసారంగా వేతనాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథలోని కార్మికులందరూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వారే అని, వీరందరికీ పీఆర్సీ ఫిట్మెంట్‌తో కలిసి జీవో నెంబర్ 60గా మార్చినందున కనీస వేతనం రూ.19వేలు బేసిక్‌గా నిర్ధారించబడిందన్నారు. 1948 కాంట్రాక్టు లేబర్ యాక్ట్, 1970 ప్రకారం ప్రధాన యజమాని మిషన్ భగీరథగానే వహించవలసి ఉండగా ఏజెన్సీలు తమ ఇష్టానుసారం వేతనాలను అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మిషన్ భగీరథ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం స్కిల్స్ ఉన్నవారికి రూ.22,500, సెమీస్కిల్స్ వారికి రూ.19,500, అంకిల్డ్ వారికి రూ.15,600గా వేతనం ఇవ్వాలని కోరారు. కార్మికులకు ఫరావిడెంట్ ఫండ్ ఈఎస్ఐలతో పాటు బోనస్ 8.33శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారంతరపు సెలవు, జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలన్నారు. వాళ్ళు ఆపరేటర్లకు టీఏ ఇవ్వాలని కోరారు. ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని, థర్డ్ పార్టీ ద్వారా కాకుండా నేరుగా యాజమాన్యమే ప్రతినెలా కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.గౌస్ అహ్మద్, శేఖర్ గౌడ్, ఎం.జగన్, సి.బాలకుమార్, బి.ఆంజనేయులు, సురేష్, బాల్యా నాయక్, జి.ఆంజనేయులు, ఎం.జగన్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న కాంట్రాక్టు ఈసీ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఈనెల 16 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్న నేటికీ పర్మినెంట్ చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేయిస్తూ కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో, ఐహెచ్ఐపీ, డబ్ల్యూహెచ్‌సీ, అబాకర్స్, 32 రికార్డులను ఆన్‌లైన్ చేస్తూ 24 గంటల పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి పేరు తెస్తూ కరోనా కష్టకాలంలో కూడా రెండు సంవత్సరాలు కష్టపడి ప్రాణాలకు తెగించి పనిచేసిన ప్రభుత్వం గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. వారి యొక్క శ్రమను గుర్తించకుండా వారిని



పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్, ఎన్‌సీడీ, పీఎస్‌సీల విసిట్, టీబీ కేసులు, లెప్రసీ ప్రతి నెల 100శాతం కావాలని పై అధికారులు ఏఎన్ఎంపై ఒత్తిడి చేస్తూన్నారన్నారు. ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పండగ వారంతా సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, సత్యనారాయణ, పరమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

కర్ణాటక తరహా ఫలితాలు తెలంగాణలో రావాలి

- కర్ణాటక శాసనసభ్యులు బీవీ.మోహన్

అచ్చంపేట : శాసనసభ ఎన్నికలలో కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన ఫలితాలు తెలంగాణ రాష్ట్రంలో వచ్చే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి, కర్ణాటక శాసనసభ్యులు బీవీ.మోహన్ సూచించారు. ఆదివారం అచ్చంపేటలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి పనిచేసిన ప్రతి కార్యకర్తలను పార్టీ అధిష్టానం గుర్తించుకుంటుందని చెప్పారు. ఏఐసీసీ వారు నిర్వహించిన నేతృత్వ సంఘం శిక్షణ (కర్ణాటక ఘట్టప్రభ, మహారాష్ట్రలోని సేవాగ్రం గాంధీ ఆశ్రమంలో) 20రోజుల శిక్షణను పూర్తిచేసుకుని వచ్చిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ చత్రు నాయక్‌ను శాలువాతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మల్లురవి, అమ్రాబాద్ జడ్పీటీసీ డాక్టర్ అనురాధ, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుశీల ఉన్నారు.



సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సీసీ రోడ్డు ఎక్స్ టెన్షన్ నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర్ ఆచారి మాట్లాడుతూ పనులు త్వరగా, నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే సహకారంతో కొల్లాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమన్నారు. డీవైడర్ పనులు పూర్తి అయ్యాయన్నారు. చౌరస్తాల సుందరీకరణ పనులు, జగ్జీవన్‌రామ్ చౌరస్తా దగ్గర పురపాలక సంఘం కమాన్ పనులు, అలాగే పట్టణంలో పలుచోట్ల సీసీ రోడ్లు, సైడ్ కాలువల పనులు, వార్డులలో పార్కులు నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మిషన్ భగీరథ పైపులు ద్వారా మంచినీటి సరఫరా త్వరలో చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజలకు పారిశుద్ధ్య పరంగా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లు విడుదల



నవతెలంగాణ-కొల్లాపూర్

తొలి బహుజన రాజస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జన్మదిన ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న సాయంత్రం 4గంటలకు కోడేరు బస్టాండ్ ఆవరణలో నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార సంకల్ప సభ వాల్ పోస్టర్లని కొల్లాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర విడుదల చేశారు. ఈ కార్యక్రమం బీఎస్పీ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ ఈ సంకల్ప సభకు ఎస్సీ ఎస్టీ, బీసీ లు బహుజనులంతా హాజరై విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ నెంబర్ గగనం శేఖరయ్య, జిల్లా కోశాధికారి కేశపాగ వెంకటేష్, కార్యదర్శి కాటం విష్ణు తేజ, జిల్లా మహిళా కన్వీనర్ విద్యారాణి, అసెంబ్లీ అధ్యక్షుడు మునిస్వామి, అసెంబ్లీ ఇన్చార్జ్‌లు వెంకటేష్ నాయుడు, గోపాల్, పెద్ద కొత్తపల్లి మండల అధ్యక్షుడు పుట్టపాక విష్ణు, పాన్‌గల్ మండల అధ్యక్షుడు అంజి, చిన్నంబాయి మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, కోడేరు మండల అధ్యక్షుడు దర్గాస్వామి, ఉపాధ్యక్షుడు మబ్బు రాము, కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు సలాకర్, సీనియర్ నాయకులు విధాత, కంట్రోల్ రాజ్ , దేవుని రాజు, సుధాకర్, శివ, దానయ్య రాకేష్, మధు, కురుమయ్య మల్లేష్, పవన్, హరి, శంకర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు ఫోటోగ్రాఫర్లు బైక్ ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎస్.ఎం.ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక ఫోటో క్లిక్‌తో తమలోని నైపుణ్యాన్ని ప్రపంచం మొత్తం చూసేలా చేసే వారు ఫోటోగ్రాఫర్ అన్నారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నానని, అదనంగా అవసరమైతే అందజేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉన్న ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ఫోటోగ్రాఫర్ల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. మొత్తం 119 నియోజకవర్గంలో పది నియోజకవర్గాలలో మాత్రమే ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ భవనాలు ఏర్పాటు చేశారన్నారు. అందులో మన కొల్లాపూర్ ఒక్కటి అన్నారు. ఎమ్మెల్యే ప్రజా సంక్షేమమే కాకుండా ఫోటోగ్రాఫర్ల సంక్షేమం గురించి ఆలోచించే మంచి మనసున్న వ్యక్తి, ఎంతో పెద్ద మనసుతో మేము అడిగిన వెంటనే స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఏరులై పారుతున్న గుడుంబా

నవతెలంగాణ-వంగూరు

ఏరులై పారుతున్న గుడుంబా అమ్మకాలపై పట్టించుకునే నాధుడు లేడని కొంతమంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు సర్వారెడ్డిపల్లి, తుమ్మలపల్లి, ఉల్లంపల్లి గ్రామాలలో విస్తృతంగా గుడుంబా అమ్మకాలు కొనసాగుతున్నాయని మహిళా సంఘలా సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంగూరులో నల్లబెల్లం దొరకపోయినప్పటికీ గుడంబా తయారీలు మాత్రం ఆగడం లేదని మహిళలు చర్చించుకుంటున్నారు. మగవారు గుడుంబా కు బానిస కావడంతో 30 నుంచి 45 వయసు వారు మృత్యువాత పడుతున్న సంఘటనలు ఎన్నో లేకపోలేదని అందరికీ తెలిసిన విషయమే. అదేవిధంగా మహిళలు ఒంటరి మహిళలుగా మిగిలిపోతున్నారు. మండల కేంద్రంలో పదుల సంఖ్యలో గుడుంబా అమ్మే వారు ఉన్నారని, వీరికి గుడంబా ఎక్కడి నుంచి సరఫరా అవుతుందని ఆప్కారి అధికారులు పట్టించుకోవడంలో విఫల మయ్యారని పలువురు చర్చించుకుంటున్నారు. గుడుంబా అమ్మే వారి లిస్ట్ ఆప్కారి అధికారుల దగ్గర ఉన్నప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారంటే వారికి ముడుపులు ముడుతున్నాయని కొంతమంది మహిళలు ఆరోపిస్తున్నారు. అంతెందుకు మండల కేంద్రంలో తెల్లవారు జామున 4గంటలకే అమ్మకాలు చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇప్పటికైనా ఆప్కారి పోలీసు సిబ్బంది మేలుకొని గుడుంబా అమ్మకాలకు స్వస్తి చెప్పి పేద ప్రజల జీవితాలలో వెలుగు నింపాలని పలువురు కోరారు.

పుష్పాలంకరణ వేడుకలో..

నవతెలంగాణ-కొల్లాపూర్

పుష్పాలంకరణ వేడుకలో సింగిల్ విండో డైరెక్టర్ జూపల్లి రఘుపతి రావు ఆదివారం కొల్లాపూర్ మండలం, కుడికిల్ల గ్రామానికి చెందిన సంకే చెన్నకేశవులు, శివలీల దంపతుల ఆహ్వానం మేరకు వారి కూతురు పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్నారు. ఆయన వెంట కుడికిల్ల గ్రామ సర్పంచ్ జ్యోతి రామ్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలకు అండగా .. బీఆర్ఎస్

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- రెండో విడత గొర్రెల పంపిణీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గొల్ల కురుమలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం గద్వాల మండలంలోని పరమాలలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాలు గొల్లకురుమ సోదరులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించు కున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా మధ్యవర్తులు లేకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామంలో ప్రతి విద్యార్థి చదువుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా భ్యాసం జరుగుతుందని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం 1లక్షల 20వేలు ఖర్చు చేసి ప్రతి విద్యార్థిని చదువుకోడానికి కృషి చేస్తుందని అన్నారు. పేదల కష్టాలు తెలిసిన నాయకుడు, మనసున్న మహారాజు , మహ నీయుడు ,ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ప్రాధా న్యత కలిగిస్తూ కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. కురువ కులస్తుల అభివృద్ధికి గొర్రెల పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో విడత గొర్రెల పంపిణీ కూడా ప్రతి లబ్దిదారులకు అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇదేవిధంగా కురువ కులస్తులకే కాక, మత్స్యకారులకు, గీతన్నలకు, నేతన్నలకు, నాయీ బ్రాహ్మణులకు, రజకులకుల చేతి వృత్తుల వారికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ వస్తుందని అన్నారు. మిగిలిన, రాని వారికి త్వరలో లబ్దిదారులకు గొర్రెల బదులైన వారి ఖాతాలో డబ్బులను జమ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, మీరే గొర్రెలను కొనుగోలు చేసి వాటి ద్వారా అభివృద్ధి చెందాలని సూచించారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలు నిరంతర ప్రక్రియ అని, ఎవరూ అధైర్య పడకండని, విడతల వారీగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తారన్నారు. కులాల పేరుతో మతాల పేరుతో చిచ్చు లు పెట్టడానికి రకరకాల వేషాలు వేసుకొని మాయమాటలు చెప్పడానికి వస్తా రని, వారి మాటలను నమ్మవద్దని సూచించారు. మరొసారి సీఎం కేసీఆర్‌ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్, సర్పంచులు మన్యం,వాసు, ఆలయ కమిటీ డైరెక్టర్ అంజి, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు,కురుమన్న, నాగరాజు, శ్రీకాంత్ , నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ల పార్టీకి ఓటు వేసి మోసపోవద్దు

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



గట్టు : కమీషన్ల పార్టీకి ఓటు వేసి మోసపోవద్దు జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. ఆదివారం మండలంలోని మాచర్ల గ్రామంలో డీసీసీ ఉపాధ్యక్షుడు వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ , కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో కాంగ్రెస్ జెండావిష్కరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జెడ్పీ చైర్‌పర్సన్, డీసీసీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గద్వాల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలిపించి మీ బహుజన బిడ్డను అసెంబ్లీ పంపాలని రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో మీ ముందుకు పంపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పల్లెల్లోని ప్రతి బిడ్డ ఓటు వేసి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆరునెలలో అసెంబ్లీ పనులను పూర్తి చేసిన కేసీఆర్ గట్టు ఎత్తిపోతల పథకం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన పనులలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాడనికి తొమ్మిదేళ్ల పాలన సరిపోలేదా అని ఎద్దేవాచేశారు. 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎమి సాధించిందో ప్రజలకు సమాధానం చెప్పి ప్రజా క్షేత్రంలోకి రావాలన్నారు. అధికార పార్టీ నాయకులకు ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ధ్యాస లేదన్నారు... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు రేషన్ కార్డులు,రూ.500లకు గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు.అంతకుముందు చెన్నకేశవస్వామి ఆలయంలో పుజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా బయలు దేరి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా వాల్మీకి చౌరస్తా చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్, గాంధీ, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి, బల్గేర నారాయణ రెడ్డి, గంజిపేట్ శంకర్, వీరుబాబు, వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గట్టు కృష్ణమూర్తి, గట్టు కృష్ణ, గౌస్, సత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి, దినేష్, మజీద్, జహంగీర్, జమిల్ ఆయా మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, రాఘు నాయుడు, శ్రీకాంత్ గౌడ్, విశ్వనాథ రెడ్డి, ఆరగిద్ద నరిసింహులు, అలెగ్జాండర్, ఇసాక్, విజయ్ కుమార్, విద్యార్థి నాయకుడు వెంకటేష్, యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగల నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

క్రిష్ణ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పూర్ణిమా వెంకటరెడ్డి పాటిల్ అధ్యక్షతన సోమవారం ఉదయం10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజ రుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పూర్తి నివేదికతో హాజరు కావాలని కోరారు.

అటవిశాఖ అధికారులకు నెమలి అప్పగింత




గట్టు : మండలంలోని చాగదోణ గ్రామ శివారులోని పొలం వద్ద జాతీయ పక్షి నెమలిపై కుక్కలు దాడి చేస్తుండడాన్ని గ్రామస్తులు గమనించి అక్కడికి చేరుకొని నెమలిని పరిశీలించారు. కుక్కలదాడిలో నెమలికి స్వల్ప గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం నెమలిని బైక్‌పై గట్టు మండల పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దీంతో పోలీసులు, అటవిశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రజలు జంతువులు, పక్షులు పట్ల ఇంత మంచి హృదయభావం, మానవత్వం కలిగి ఉన్నారని అన్నారు. అనంతరం పోలీలు అటవి శాఖ అధికారులకు నెమలిని అప్పగించారు.స్వల్పగాయాలైన నెమలికి ప్రక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించిన తర్వాత అడవిలో వదిలేస్తామని అధికారులు పేర్కొన్నారు.

చిన్నారుల బతుకులు' ఛిద్రం '

- వివిధ పనుల్లో చిన్నారులు
- అక్షరాస్యతలో వెనకబడిన గట్టు మండలం








గట్టు : మండలంలో చిన్నారుల బతుకులు ఛిద్రంగా మారాయని చెప్పవచ్చు. ప్రభుత్వం అక్షరాస్యతను పెంపొందించేందుకు ఎన్నో పథకాలను ప్రవేశపె ట్టినప్పటికీ గట్టు మండలం మాత్రం అక్షరాస్యతలో వెనుకంజలో ఉందనే చెప్పవచ్చు. ప్రభుత్వం, అధికారులు అక్షరాస్యతలో మార్పు తీసుకు వచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాలకార్మికులను అధికారుల సమక్షంలో బడిలో చేర్పిస్తున్నా వాళ్ల చదువుతున్నారని సంబు రపడి పో తున్నా.. అయినా అక్షరాస్యత పెరగడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. బాల కార్మికుల చట్టం ద్వారా 14 సంవత్సరాల్లోపు పిల్లలను పరిశ్రమలలో పనిచేయ కూడదని, అలాగే స్వాతంత్ర్య భారతదేశంలో 1986లో కొన్ని మార్పులు తీసుకొచ్చి ప్రస్తుతం ఉండే చట్టంలో 14 సంవత్సరాల్లోపు పిల్లలు పనిచేయ కూడదని నిబంధనలున్నా అవేవి పూర్తి స్థాయిలో అమలు కావడంలేదని ప్రజలు, విద్యావంతులు పేర్కొంటున్నారు. హోటల్, రెస్టారెంట్ , మెకానిక్ షాపుల్లో ,షెడ్డులు, ఇళ్లలో మండలంలో అయితే కాలా గుణంగా వచ్చే పంటలు పత్తి, పొగాకు, మిరప తదితర పంటపొలాల్లోకి చిన్నారులు పనికి వెళ్తున్న పరిస్థితి. పత్తి పంట పనుల కోసం ఆ పంట పొలానికి తల్లిదండ్రులు తమ పిల్లలతో మూడు నుంచి నాలుగు నెలలు, నెలకు రూ.12,000 నుంచి 16,000 వేల వరకు కూలీ పనులకు వెళ్తుండడం గమనార్హం. బాలకార్మిక నిర్మూలన చట్టం తీసుకువచ్చినప్పటికీ మండలంలో పూర్తిస్థాయిలో అమలు అవుతున్న దాఖలాలు కనిపించడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీలు ద్వారా పిల్లలకు పౌష్టికాహారం, విద్యను అందిస్తున్నా.. బడికి వెళ్లే వయసు అంటే 6 నుంచి పొలం పనులకు వెళ్తున్న పరిస్థితి. ప్రధానంగా తల్లిదండ్రుల సామాజిక , ఆర్థిక స్థితిగతులు చిన్నారుల విద్యపై ఎక్కువ ప్రభావం చూపుతున్నా యనడంలో సందేహం లేదు. ఒక పిల్లవాడు పొలంలో పనిచేసే వయసు లేనప్పటికీ వారు కనీసం తమ్ముడితో చెల్లినో ఆడించడానికి పనికొస్తాడని తల్లిదండ్రులు విశ్వసిస్తున్న పరిస్థితి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నా అక్షరాస్యత శాతం పెరుగకపోవడం గమనార్హం. పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు ,మధ్యాహ్న భోజనం పథకం తదితర వాటిని సమకూరుస్తున్నప్పటికీ విద్యపై ఖర్చు చేస్తున్నది కేవలం 25 శాతం దాటడం లేదని పలువురు విద్యా వంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర దేశాల్లో ఒక పిల్లనికి పాఠశాలకు పంపితే తల్లిదండ్రుల ఖాతాలో కొంత సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుంది.. లేదంటే తల్లిదండ్రులకు తగు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆయా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, అలాంటివి ఇక్కడ అమలుకు నోచుకోవడంలేదని పలువురు అంటున్నారు.ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు బడిబాట లాంటివాటిలో బడిలో చేర్పిస్తున్నా రెండో రోజు తల్లిదండ్రులు పిల్లలను యధా విధిగా వారి వారి పనిలో నిమగ్నమై బడిబాట.. మళ్లీ పని బాటగా మారి పోతుందని స్థానికులు పేర్కొంటున్నారు. కేసులు నమోదు చేసి బడికి పంపు దామన్న తల్లిదండ్రుల ఆర్థిక, సామాజిక కారణాలే అడ్డంకిగా మారు తున్నాయనడంలో సందేహంలేదని చెప్పవచ్చు. అక్షరాస్యత శాతంలో మార్పు వచ్చేవరకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వం తల్లిదండ్రులకు సహకారం అందించి వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. మండలంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచడంతో పాటు పాఠశాలలను పెంచి విద్యావిధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు.

నిరూపయోగంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్

- ఎనిమిది కోట్లతో నిర్మాణం
- పజాధనం వృథా



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఆగమేఘాలుగా రూ. 8 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేడేడ్ మార్కెట్‌ను నిర్మించారు. అది ప్రస్తుతానికి నిరూపయోగంగా మారి మూతపడింది. ఇదివరకు అక్కడ ఎవరూ వ్యాపారాలు చేయడానికి ఆసక్తి చూపడంలేదు. 10 సెటర్లు,102 చిన్న ఓపెన్ దుకాణాలు వ్యాపారాల కోసం నిర్మించారు. చిరు వ్యాపారులు కూరగాయలు, పళ్ళు, పూలు తదితర వ్యాపారాలు చేయడానికి అక్కడ నిర్మించారు. జూన్ 10, 2021 రోజున రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. జనవరి 24, 2023 న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ ప్రారంభించారు. ఈ మార్కెట్ తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా ఉందని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డిని అభినందించారు. ప్రస్తుతం ఆ యొక్క ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో వ్యాపారం చేయడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. రోడ్లపై వ్యాపారం చేయకూడదని ఎంతో ఇష్టంతో ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలో మార్కెట్ నిర్మింప చేస్తే నారాయణపేట పాలకులు, సంబంధిత అధికారులు ఎమ్మెల్యే ఆశలను నీరు గారుస్తున్నారు. కోట్ల ప్రజాధనం వృధా అవుతున్నదని నారాయణపేట పట్టణ ప్రజలు వాపోతున్నారు. మార్కెట్ నిర్మాణం విషయంపై నవ తెలంగాణ విలేఖరి పళ్ళు, పూలు, కూరగాయలు తదితర వ్యాపారాలు చేసేవారిని సంప్రదించి అడుగగా.. అక్కడికి పట్టణ ప్రజలు కొనుగోలు చేయడానికి రావడం లేదని పేర్కొన్నారు. రైతు బజార్ లోనే వ్యాపారాలు కొనసాగిస్తామని, ఫుట్ పాత్ పళ్ల వ్యాపారులను సంప్రదిస్తే రోజు మూడు వేల నుంచి రూ. 4000లు అమ్ముకునే పళ్ళ వ్యాపారులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో వ్యాపారం ప్రారంభిస్తే కేవలం రూ.70లు మాత్రమే ఒక రోజు వ్యాపారమైనట్లు తెలిపారు. తెచ్చిన పండ్లు కుళ్లిపోవడానికి ఆస్కారం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు పాత బస్టాండ్ ప్రాంతంలో పళ్ల దుకాణాలు, రైతు బజార్ దగ్గర కొన్ని కూరగాయల దుకాణాలు ఉండటంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో అమ్మడానికి ఇతరులు ఆసక్తి చూపడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మూతపడి ఉన్నది. ఏది ఏమైన ప్రజా ధనం వృథాగా అవుతున్నదని పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో వ్యాపారాలు కొనసాగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయాన్ని మున్సిపల్ కమిషనర్‌ని వివరణ కోసం ఫోన్ చేస్తే ఆసుపత్రిలో ఉన్నానని సమాధానం ఇచ్చారు.



పరేడ్ రిహార్సల్స్ పరిశీలన

నారాయణపేటటౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. ఆగస్ట్ 15 న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు అధ్వర్యంలో ఆదివారం ఆర్ఐ శేఖర్ బాబు పరేడ్ కమాండర్ గా జిల్లా సాయుధ పోలీస్ బలగాలు సెర్మోనియల్ పరేడ్ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐలు ఇందిర, శివ శంకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ఉంటా..

- మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు



క్రిష్ణ : నిరుపేదలకు ఎప్పటికీ అండగా ఉంటూ తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు అన్నారు. ఆదివారం గుడేబల్లూర్ గ్రామంలో ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని నిరుపేదలకు స్వీట్లు, దుస్తులు, వంట సామగ్రిలను అందజేశారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన స్వర్గీయ నక్క నరసప్ప కుటుంబ సభ్యులకు రెండు నెలల రేషన్‌తో పాటు నెలకి వెయ్యి రూపాయలు నిరంతరాయంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరేష్, గ్రామ రైతు సమితి కో ఆర్డినేట్ గోనిపేట వెంకటేష్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంతోష్, తిమ్మప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి అహర్నిశలు కృషి : ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గద్వాల నియోజకవర్గంలోని అంగన్‌వాడీ టీచర్ల ఆశీర్వాద సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అంగన్వాడి టీచర్లు ఆయా వర్కర్లు మౌలిక సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొనే వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను, గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించిన వారి గౌరవం పెంచే విధంగా వారి వేతనాలను పెంచి ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ భవనాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందజే స్తుందని, అలాగే న్యూట్రిషన్ కిట్లు, అదేవిధంగా డెలివరీ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చేందుకు ప్రభుత్వమే 102 వాహనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. తర్వాత కేసీఆర్ కిట్టు మగ పిల్లవాడు పుడితే రూ.12000లు, ఆడపిల్ల పుడితే రూ.13000లు అందించడంతో పాటు కేసీఆర్ కిట్టు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా లబ్దిదారులు లబ్ది పొందే విధంగా చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని చెప్పారు. వీఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందని, భవిష్యత్‌లో మిమ్మల్ని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన మహిళలకు శ్రీరామరక్ష అ న్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నట్లు తెలిపారు. మహిళల రక్షణకు షీ టీంలు, ఏర్పాటు చేసిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లపై ఆయాల పైన ప్రజలకు పూర్తి విశ్వాసం నమ్మకం ఉన్నదని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ పిల్లలుగా భావించి అంగన్వాడీలో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాలుగా తోడుగా ఉండి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. కరోనా సమయంలో అంగన్వాడీ టీచర్లు , ఆయాలు, ఏఎన్ఎంలు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మరొసారి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యేని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కురువ పల్లయ్య, కురుమన్న, మహిళా నాయకురాలు రాధా మధుమతి,రాధా, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



గట్టు : మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీల ఏర్పాటులో భాగంగా శనివారం రాత్రి ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ , మండల ఇన్‌చార్జి గువ్వలదిన్నె జంబయ్య నేతృత్వంలో ఏర్పాటు చేసిన నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేటుదొడ్డి మండలంలోని గంగన్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుడిసె కర్రెన్న, ఉపాధ్యక్షులుగా డీ. రంగన్న, పాపరాయుడు, ప్రధాన కార్యదర్శులుగా బ్యాంకు రంగన్న, సుల్ల రంగన్న, చిన్న పాంటన్న, కార్యదర్శులుగా రూబేను ,జనార్దన్, సలహదారులుగా పెద్దింటి వెంకటేష్ , గౌరవ అధ్యక్షుడిగా నర్సిములును ఎన్నుకున్నారు.

రైలు కింద పడి యువకుడి మృతి



మదనాపురం : మదనాపురం మండలంలోని నెల్విడి గ్రామ సమీపంలో గుర్తు తెలియని రైలు కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి మండలం నాచహళ్లి గ్రామానికి చెందిన కావలి యాదగిరి తండ్రి నారాయణ 32 సంవత్సరాల యువకుడు ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగించే వాడని తెలిపారు. గత సంవత్సరం యాదగిరి తమ్ముడు ఇదే స్థలంలో మృతి చెందాడని క్షణికా వేషానికి గురైన యాదగిరి శనివారం నాడు గుర్తు తెలియని రైలు కింద పడి మృతి చెందాడని వెల్లడించారు.వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి పంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలియజేశారు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నట్లు రైల్వే కానిస్టేబుల్ రామకృష్ణ సూచించారు.

నిర్వాసిత రైతులపై పోలీసుల చర్యలు అమానుషం

- నాన్‌బేయిలబుల్ కేసులను బేషరత్‌గా ఎత్తివేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉద్దేశపూర్వకంగా అధికారులు, పోలీసులు కేసులు చేస్తూ కొందరిపై టార్గెట్ చేసి వేధింపులు చేయడం అధికారులు పోలీసులు మానుకోవాలని దీనిపై జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని,లేదంటే మానవ హక్కుల కమిషన్ కి చీఫ్ సెక్రటరీకి డీజీపీ కి పిర్యాదు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెట్టం పాడు కింద నిర్మిస్తున్న చిన్నోనిపల్లి రిజర్వాయర్ భూ నిర్వాసితుల పట్ల ప్రభుత్వం, పోలుసుల వైఖరి, దౌర్జన్యం, కక్ష్య పూరీతంగా ఉందన్నారు. ఉద్దేశ పూర్వకంగా కొంత మంది అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పినట్లు పోలీసులు వినడం మంచి పరిణామం కాదని , దీనిపై జిల్లా పోలీస్ అధికారులు, ఎస్పీ వెంటనే కేసులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బేషరతుగా రైతుల పై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. దేశానికి వెన్నెముకగా ఉండి అన్న పెడుతున్న రైతులపై కుట్రలు జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. రిజర్వాయర్‌ని అడ్డుకుంటున్నారనే ఉద్దేశంతో కొందరు డ్రైవర్లతో అధికారులతో గొడవ పడ్డట్లు వీడియోలు తీసి కేసులు వేసి పోలీసుల ద్వారా ఒత్తిడి తెచ్చి నాన్ బెయిలబుల్ కేసులు ఎవరికీ తెలియకుండా బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల కోసం పోరాడితే కేసులు పెడతారా అంటు ప్రశ్నించారు. ఇప్పటికైనా కేసులు ఎత్తివేయాలని నిర్వాసితులతో కలసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న, ఏఐఎస్ఎఫ్ ప్రవీణ్, నిర్వాసితులు రామ్ చందర్ గౌడ్, వెంకటేష్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.